శింగనమల.. ఎవరికి అండ

నెరవేరిన దశాబ్దాల కల

శింగనమలలోని రంగారాయల చెరువు జిల్లాలోనే అతి పెద్దది. చెరువు ఆయకట్టుదారుల కల నాలుగున్నర దశాబ్దాలకు సాకారమైంది. శింగనమల చెరువుకు నీటి కేటాయింపు అనేది ఎన్నో ఏళ్ల పాటు హామీగానే నిలిచిపోయింది. ఎందరో ఎమ్మెల్యేలుగా గెలిచారు. కానీ ఎవ్వరూ నెరవేర్చలేక పోయారు. కానీ జొన్నల గడ్డ పద్మావతి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి చెరువు నీటి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చెరువు లోకలైజేషన్ చేస్తూ ఒక టీఎంసీ కృష్ణ జలాలు కేటాయించారు. దీంతో ఆయకట్టు రైతుల దశాబ్దాల కల నెరవేరింది. అలాగే మత్స్యకారులకు ఉపాధి లభించింది. ఇది వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు విజయానికి దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.


మరువ పారుతున్న శింగనమల చెరువు (ఫైల్)



శింగనమల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్, నిరక్షరాస్యుడు అంటూ ప్రచారంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. ఆ వ్యాఖ్యలకు సోషల్ మీడియా అంతా వీరాకు అండగా నిలిచింది. టిప్పర్ దీ కొంటే సైకిల్ తుక్కు తుక్కవతుందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టు చేసి చంద్రబాబుకు సమాధానం చెప్పారు. చంద్రబాబు హేళనగా మాట్లాడిన మాటలు టీడీపీ అభ్యర్థి పరాజయానికి బాటలు వేశాయి. అలాగే నియోజకవర్గంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధి పనులు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు విజయానికి దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకుల అంచనా

- శింగనమలలో ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గెలుపు లాంఛనమే అంటున్న రాజకీయ విశ్లేషకులు
- శింగనమల చెరువు లోకలైజేషన్‌తో నెరవేరిన దశాబ్దాల కల

శింగనమల/గార్లదిన్నె: నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండడంతో నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి బలంగా వీస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వైఎస్సార్‌సీపీలో ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు, ఆకర్షితులై నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో టీడీపీ నుంచి నాయకులు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరడంతో టీడీపీ అభ్యర్థి గుండెల్లో దడ పుట్టింది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మన్నెపాకుల వీరాంజనేయులు పేరు ఖరారు నుంచి ప్రచార పర్వం దాకా మిగతా పార్టీలకు అందనంత స్పీడ్‌లో ఫ్యాన్ దూసుకెళ్లింది. మరో వైపు టీడీపీ, కాంగ్రెస్ ప్రచారంలో పూర్తిగా వెనుకబడ్డాయి. రెండు పార్టీల్లోనూ పూర్తిగా స్తబ్దత నెలకొంది.అభ్యర్థుల ఖరారులో వైఎస్సార్‌సీపీ ముందుంటే టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ఆలస్యం చేశాయి.తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ కూటమిలో బండారు శ్రావణికి సీటు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ శైలజానాథ్‌కు సీటు ప్రకటించింది.

వీరా విజయానికి ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల కృషి ..

అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకు పోయింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి రంగంలోకి దిగి, శింగనమల నియోజకవర్గం లోని నాయకులను సమన్వయం చేసుకుంటూ అభ్యర్థి వీరాంజనేయులు గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. ప్రతి మండలంలోని నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలకు చేసి మోసం, వైఎస్సార్‌సీపీలో జరిగిన మేలును గుర్తు చేస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వ హాయంలో సాగు, తాగు నీటి కొరత, పంటలకు అందని భరోసా, డ్వాక్రా, రైతులకు రుణమాఫీ దాటివేత, జన్మభూమి కమిటీలు వంటివి అస్త్రాలుగా మలచుకుని, టీడీపీ తీరును ఎండగట్టారు.

పార్టీ సీనియర్ నాయకులంతా ఏకమై ...

శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, పుట్లూరు, యల్లనూరు మండలాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు , వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు , ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు అందరూ ఏకమై వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు వెన్నంటే ఉంటూ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఇలా వీరాంత ఒక వైపు జట్టు కట్టడంతో వైఎస్సార్సీపీ విన్నింగ్ టీమ్‌గా అందరూ భావిస్తున్నారు. మరోవైపు కూటమిలో గుర్తింపు పొందిన నాయకులు, రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన వారు, ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగిన వారు లేక పోవడంతో టీడీపీ శ్రేణుల్లో గుబులు పుట్టిస్తోంది.

కార్యకర్తల్లో జోష్


వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనే యులు ఎన్నికల ప్రచారం జోరుగా చేశారు. అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రస్తుత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి సహకారంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రచారం చేశారు. అలాగే అసంతృప్తి నేతలను నేతలను సముదాయిస్తూ ముందుకు సాగారు. మండలాల వారీగా బహిరంగ సభలు నిర్వహించి కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రధానంగా నియోజకవర్గంలో అభ్యర్థి రోడ్డు షో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపింది.

గ్రామాల్లో పల్లెనిద్ర...

రాష్ట్రంలో ఎక్కడా ఏ ఎమ్మెల్యే అభ్యర్థి చేయలేని విధంగా శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. పగలంతా ఎన్నికల ప్రచారం చేసి, రాత్రి గ్రామంలోనే పల్లె నిద్ర చేసి, అక్కడ ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత సమస్యలు పరిష్కరిస్తామని ఆయా గ్రామ ప్రజలకు హామీ ఇస్తూ మన్ననలు పొందారు.

రూ.కోట్లతో అభివృద్ధి పనులు

నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నల గడ్డ పద్మావతి పాలనలో బుక్కరాయ సముద్రం దేవరకొండపైకి రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు వేయడం, ఇస్లాంపూర్ కాలనీలో రూ.1.20 కోట్లతో డ్రైనేజీ పనులు, నార్పల రోడ్డు, డ్రైనేజీ కోసం రూ.కోటి, కేవీఎస్‌నగర్ ఐలమ్మకాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కోసం రూ.1.20 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టారు. నార్పలలో ఎన్నో సంవత్సరాలుగా నోచుకోని నార్పల కూతలేరు బ్రిడ్జి నిర్మాణం, తరిమెల–చిట్టూరు మధ్య బ్రిడ్జి నిర్మాణం వంటివి మండలాల్లో అనేక అభివృద్ధి పనులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనేమంది ఆర్థికంగా లబ్ధి పొందారు.



నియోజకవర్గం ఓటర్ల వివరాలు				
మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
గార్లదిన్నె	22,623	23,064	08	45,695
శింగనమల	16,772	17,200	05	33,977
బుక్కరాయసముద్రం	29,993	30,853	10	60,856
నార్పల	23,428	23,463	05	46,896
పుట్లూరు	15,625	15,380	00	31,005
యల్లనూరు	14,486	14,457	01	28,994
	1,22,927	1,24,417	29	2,47,373




సంక్షేమానికి జై.. దౌర్జన్యానికి నై

- ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై ప్రజలకు పెరిగిన నమ్మకం
- జేసీ కుటుంబంపై పెల్లుబుకుతున్న వ్యతిరేకత



తాడిపత్రి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి మరోసారి విజయం సాధించనున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. జేసీ సోదరుల దౌర్జన్యాలకు భయపడి 2019లో ఓటర్లు ఎమ్మెల్యే కేతిరెడ్డిని గెలిపించారు. ఓటర్ల నమ్మకాన్ని ఆయన వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి గ్రామానికే ప్రభుత్వ పాలన తీసుకొచ్చి అందరి మన్ననలు పొందారు.


వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.5 కోట్లతో చిట్టూరు- తరిమెల పెన్నానదిపై నిర్మించిన బ్రిడ్జి



తాడిపత్రిరూరల్: తాడిపత్రిలో వైస్సార్‌సీపీ గెలుపు లాంఛనమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరుగనుంది. మరోసారి జేసీ కుటుంబాన్ని ఓడించడానికి ఓటర్లు సమాయత్తమవుతున్నారు. 40 ఏళ్లల్లో ఎప్పుడూ చూడని సంక్షేమం, అభివృద్ధిని తాడిపత్రి నియోజకవర్గ ప్రజలు ఐదేళ్లల్లో కళ్లారా చూశారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించేందుకు ఓటర్లు మద్దతుగా నిలుస్తున్నారు. గతంలో ఎప్పుడూ కొట్లాటలు, దౌర్జన్యాలు, దాడులు, ప్రతి దాడులు, రౌడీజం, అక్రమ సెటిల్‌మెంట్లుతో జేసీ బ్రదర్స్, వారి అనుచరులతో వణికిపోయేవారు. ఇక అసాంఘిక శక్తులైన మాట్కా, పేకాట వంటి జూదాలతో పేదలు, కూలీలు బజారునపడ్డారు. 2019 నుంచి తాడిపత్రి పరిస్థితులు మారిపోయాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల జీవనవిధానం మారింది. ప్రతి ఇంటికీ ఏదో రూపంలో లబ్ధి చేకూరింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం జన్మభూమి కమిటీలను ఆశ్రయిస్తూ రూ.వేలు సమర్పించుకోవాల్సి వచ్చేది. అయినా కొత్త పింఛన్ వస్తుందన్న ఆశ లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులు దరఖాస్తు చేసుకుంటే చాలు మంజూరైంది. అప్పట్లో రచ్చబండలు, చెట్ల వద్ద పింఛన్లల పంపిణీ కార్యక్రమం జరిగేది. అక్కడికి వృద్ధులు, దివ్యాంగులు వెళ్లడానికి ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం వలంటీర్లు ఉదయం ఐదు గంటలకే ఇళ్ల వద్దకు వచ్చి ఠంచన్‌గా పింఛన్లు ఇస్తున్నారు. ప్రభుత్వ పథకాలైన అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, నాడు–నేడు కింద పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచారు. డ్వాక్రా మహిళల రుణాల మాఫీ, రైతులకు రైతు భరోసా కల్పించారు. వార్డు, గ్రామ సచివాలయాలతో స్థానికంగా ప్రజల సమస్యలకు పరిష్కారం లభించింది. వీటన్నింటితో ప్రజలు ఎంతో సుఖంగా వున్నారు. వైఎస్సార్‌సీపీ స్థానంలో టీడీపీ వస్తే పాత కష్టాలు పునరావృతం కావడంతో పాటు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు రద్దు అవుతాయన్న భయం ప్రజల్లో వుంది. దీంతో టీడీపీకి కాకుండా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా వున్నారు.

జేసీ కుటుంబంపై సన్నగిల్లిన విశ్వాసం

తాడిపత్రి ప్రజలకు జేసీ కుటుంబంపై విశ్వాసం సన్నగిల్లింది. 2019కి పూర్వ భయానక పరిస్థితులు, అసాంఘిక కార్యకపాలనుతిరిగి తెచ్చుకోవడానికి ప్రజలు ఇష్టపడడం లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇచ్చిన హామీ మేరకు తాడిపత్రిలో మట్కా, పేకాటపై ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఉక్కుపాదం మోపి జేసీ అనుచరుల అరాచకాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. గంప వ్యాపారులు, చిరు వ్యాపారులపై బలవంతంగా వసులు చేస్తున్న మున్సిపల్ రుసుం రద్దు చేయించి వారికి అండగా నిలిచారు. తాడిపత్రి ప్రజల కల అయినా వంద పడకల ఆస్పత్రిని కట్టించారు. మున్సిపల్ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులను తీసుకు వచ్చారు.

మున్సిపల్ ఎన్నికల్లో చేసిన తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం

జేసీ ప్రభాకర్‌రెడ్డి మాయమాటలు నమ్మి 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు తప్పు చేశామని ఒప్పుకుంటున్నారు. చేసిన తప్పును ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. ఎందుకంటే అభివృద్దిద్ది ముసుగులో అక్రమాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ వచ్చారు. ఎక్కడా ఎమ్మెల్యే పెద్దారెడ్డికి పేరు వస్తుందన్న దురాలోచనతో అభివృద్ధి కోసం వచ్చిన నిధులు ఖర్చుచేయకుండా అడ్డుపుల్ల వేయడంతో దాదాపు 8 నెలలుగా మురిగిపోతున్నాయి. జేసీని చూస్తే వ్యాపారులు గడగడలాడేవారు. ఎప్పుడు ఏం కొంపమీదకు తెస్తారో, జరిమానాల పేరుతో రూ.వేలకు వేలు కట్టించుకుంటారో, చందాల పుస్తకాలు పంపి బలవంతంగా ఎంత మొత్తం నగదు రాయించుకుంటారోనన్న ఆందోళనతో చచ్చి బతికారు. ఎమ్మెల్యేగా పెద్దారెడ్డి గెలిచాక తాడిపత్రిలో అలాంటి పరిస్థితులకు స్వస్తి పలికారు.

ముందే ఓటమిని అంగీకరిస్తున్న జేసీ

ఎవరైనా పోలింగ్ సరళిని బట్టి గెలుపు, ఓటములపై ఓ నిర్ణయానికి వస్తారు. కానీ జేసీ మాత్రం పోలింగ్ జరగక ముందే ఓటమిపై ఓ అంచనాకు వచ్చారని ఆయన ప్రవర్తన చూస్తుంటే ఎవరికైనా అర్థమవుతుంది. ప్రెస్ మీట్ పెట్టి మరీ ఉద్యోగులను ఇష్టానుసారం మాట్లాటడం, రోడ్‌షోల్లో ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై ఆయనతోపాటు కుటుంబ సభ్యులు ఉక్రోషాన్ని వెళ్లగక్కడం పట్ల ప్రజలు అస్యహించుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిస్తే ప్రజలకు ఎం చేస్తామో హామీలు ఇస్తారే కానీ అక్కసును వెళ్లగక్కడమేమిటని ప్రజలే ముక్కున వేలేసుకుంటున్నారు, జేసీతో పాటు ఆయన కుటుంబ సభ్యుల ప్రచారంలో ప్రజల నుంచి పెద్దగా స్పందన లభించకపోవడం వారిలో నిర్వేదాన్ని కలిగిస్తోంది. దీన్నిబట్టి చూస్తే పోలింగ్‌కు ముందే జేసీ ఓటమిని అంగీకరించినట్టు కనిపిస్తోంది. మొత్తం మీద తాడిపత్రి ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కడుతున్నారని మేధావులు పేర్కొన్నారు.

నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో తాడిపత్రి మండలంలోని ఆటోనగర్‌లో రూ.6 కోట్లతో సిమెంట్ రోడ్లు, ఆర్టీటీ కాలనీలో రూ.10 కోట్లతో సిమెంట్‌రోడ్లు, రూ.20 కోట్లతో అనంతపురంరోడ్డు- కడప రోడ్డు వరకూ అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. రూ.రెండు కోట్లతో సజ్జలదిన్నె- బోడాయిపల్లి వరకు తారురోడ్డు, వైఎస్సార్ గ్రామీణ పార్కు, రూ.700 కోట్లతో ముచ్చుకోట నుంచి వెంటరెడ్డిపల్లి వరకూ ఎన్‌హెచ్-544డీ రోడ్డు, యాడికి మండల కేంద్రంలో రూ.రెండు కోట్లతో సిమెంట్‌రోడ్లు, కాలువల నిర్మాణం, రూ.7 లక్షలతో రాయల చెరువులో వినియోగదారుల కేంద్రం, యాడికి-వేములపాడు రోడ్డుకు రూ.20లక్షలు, యాడికి కాలువకు నాలుగు పర్యాయాలు నీటిని సరఫరా చేయడం వల్ల భూగర్భలు పెరడగంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పెద్దవడుగూరు మండలంలో చిట్టూరు–తరిమెల వద్దగల పెన్నానదిపై రూ.5 కోట్లతో బ్రిడ్జి, మరో రూ. 5 కోట్లతో సిమెంట్ రోడ్డు, చిట్టూరు- పామిడి వరకూ రెండు కోట్లకు పైగా నిధులతో తారురోడ్డు, గండికోట జలాలతో 22 పంచాయతీలకు నీటి సమస్యకు చెక్ పెట్టారు. పెద్దపప్పూరు మండలంలోని జూటూరు- వెంగంపేట పెన్నానదిపై రూ.కోటిన్నరతో కాజ్‌వే, అశ్వర్థం వద్ద పెన్నానదిపై రూ.35 లక్షలతో కాజ్‌వే పునరుద్ధరణ, రూ.10 కోట్లతో వరదకాలువ పనులు జరుగుతున్నాయి.

నియోజకవర్గంలో ఓటర్ల వివరాలు				
మండలం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
తాడిపత్రి పట్టణం	45513	44561	16	87,090
తాడిపత్రి రూరల్	25037	25469	04	50,510
యాడికి	23,115	23,135	04	46,254
పెద్దపప్పూరు	14,304	13,809	02	28,115
పెద్దవడుగూరు	18,527	18,384		36,911
మొత్తం	1,23,496	1,25,358	26	248880


తాడిపత్రి పట్టణంలోని టీచర్స్‌కాలనీలో రూ.45 లక్షలతో వేసిన సిమెంట్ రోడ్డు

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

యాడికి: మండల కేంద్రంతోపాటు రాయలచెరువు ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పోలింగ్ కేంద్రంలో మౌలిళిక వసతులను, ఏర్పాట్లను తనిఖీ చేసి ఎన్నికల అధికారులకు సూచనలు, సలహాలిచ్చారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహనవల్లి, డీటీ బాలమ్మ పాల్గొన్నారు.

'కోటంక'లో ప్రత్యేక పూజలు


అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రధాన అర్చకుడు రామాచార్యులు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం

- నేడు పోలింగ్

తాడిపత్రి అర్బన్: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లోకి రావడంతో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. సోమవారం పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం వద్ద ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ఓ రామభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లేదుకు రిపోర్టు చేసుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 274 పోలింగ్ కేంద్రాల్లో 662 ఈవీఎంలను ఏర్పాటు చేశారు. విధుల్లో 15,300 మంది అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 316 మంది పోలింగ్ అధికారులు, 329 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 106 మంది మైక్రో అబ్జర్వర్లు, 1,136 మంది ఓపీఓలు విధుల్లో పాల్గొననున్నారు. ఆదివారం వారికి ఆర్ఓ ఎన్నికల విధులను కేటాయించారు. వారికి ఎన్నికల సామగ్రి స్వాధీనం చేశారు. ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రితో సిబ్బంది పోలీసు బందోబస్తు నడుమ ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఈ వ్యవహారాన్నంతటిని నియోజకవర్గ నోడల్ అధికారి మేఘ స్వరూప్ పర్యవేక్షించారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా బ్యారికేడ్లు, షామియానాలు, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ కొనసాగనుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 169 ప్రాంతాల్లో 274 పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు. మొత్తం 29 రెవెన్యూ రూట్లుగా విభజించారు. 59 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్పీఎఫ్ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

యాడికి: మండలంలోని 14గ్రామ పంచాయతీల్లోని 37గ్రామాల్లోని 55 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఆదివారం తరలివచ్చారు. ఈవీఎంలు, వీవీప్యాట్స్, ఇతర సామగ్రితో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 55 పోలింగ్ కేంద్రాల పరిధిలో పురుషులు 23,115మంది, స్త్రీలు 23,135 మంది, ఇతరులు 4 మొత్తం 46,254మంది ఓటర్లు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రీసైడింగ్ అధికారి, సహాయ ప్రీసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ అధికారులను కేటాయించారు. అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలింగ్ కేంద్రాల వద్ద సీఐ నాగార్జున రెడ్డి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అధికారులు కోరుతున్నారు.


తాడిపత్రిలో సిబ్బందికి పోలింగ్ విధులు కేటాయిస్తున్న నోడల్ అధికారి మేఘస్వరూప్, ఆర్ఓ రామభూపాల్‌రెడ్డి


బుక్కరాయసముద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కు చేరుకుంటున్న సిబ్బంది

బుక్కరాయసముద్రం: సాధారణ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాటు సిద్ధం చేశారు. మండలంలో ఎన్నికల నిర్వహణకు 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలో సోమవారం ఎన్నికల నిర్వహణకు అధికారులు 64 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఓటింగ్ నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియ నిర్వహణకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో 7 మంది చొప్పున 64 కేంద్రాల్లో 448 మంది సిబ్బందిని నియమించారు. అలాగే ఎన్నికల నిర్వహణకు ఒక డీఎస్పీ, సీఐ, ఒక ఎస్ఐతోపాటు కర్ణాటక నుంచి 50 మంది హోం గార్డులు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ 80 మందితో పాటు మరో 100 మంది కానిస్టేబుళ్లు, స్పెషల్ పార్టీ సిబ్బందిని నియమించారని బీకేఎస్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గార్లదిన్నె: మండలంలో సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఆదివారం రాత్రి మండలంలోని 50 పోలింగ్ కేంద్రాలకు అనంతపురం ఆర్ట్స్ కళాశాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఎన్నికల సిబ్బంది ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రి తీసుకుని బస్సులో బయలుదేరి గార్లదిన్నె మండలంలో వారికి కేటా యించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.అలాగే విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా ఈవీఎంలు మొరాయించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు.

యల్లనూరు: మండలవ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లల్లో అన్ని ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దారు జయ ప్రసాద్, ఎంపీడీఓ వీరాజు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, కరెంటు, ర్యాంపులతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించామన్నారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ అన్ని గ్రామాల్లో మొదలైతుందన్నారు. పీఓలు, ఏపీఓలు, పోలీసులు ఎన్నికల విధులకు హాజరయ్యారు.

పుట్లూరు: మండలవ్యాప్తంగా సోమవారం జరిగే ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లను పూర్తీ చేశారు. మండలంలో 39 పోలింగ్ స్టేషన్లు ఉండగా 30932 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద రద్దీని నియంత్రించడానికి బారికేడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నీడ ఉండేలా టెంట్లు వేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద ముగ్గులను రంగులతో అందంగా వేశారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా వ్యవహరించాలి

తాడిపత్రి అర్బన్: పోలింగ్ సందర్భంగా అప్రమత్తంగా వ్యవహరించాలని అనంతపురం పార్లమెంట్ సెగ్మెంట్ ఎన్నికల పోలీస్ పరిశీలకుడు రవికుమార్ సిబ్బందిని ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివారం పోలింగ్ సిబ్బందికి బందోబస్తును నియమించేందుకు సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో డీఎస్పీ గంగయ్య పోలీసు సిబ్బందికి పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. ఈ తతంగాన్ని పోలీస్ పరిశీలకుడు రవికుమార్ పరిశీలించి సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేందుకు వీలుగా బందోబస్తును చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 39 పోలీస్ రూట్లను ఏర్పాటు చేశామని 150 మంది కర్ణాటక పోలీసులు, 70 మంది సీఆర్పీఎఫ్, 70 మంది బీఎస్ఎఫ్, 94 మంది నాగాలాండ్‌పోలీసులు, 102 మంది లోకల్ పోలీసులు, ఓ అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ, ఐదుగురు సీఐలు, ఏడుగురు ఎస్ఐలతో పాటు ఐదు స్ట్రైకింగ్ ఫోర్సు బృందాలు, 2స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సు బృందాలతో ఎన్నికల బందోబస్తును నిర్వహిస్తున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు.


సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న పోలీస్ పరిశీలకుడు రవికుమార్

ఎన్నికల్లో గట్టి పోలీస్ బందోబస్తు

గార్లదిన్నె: మండలంలో సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పోలీస్, పోలింగ్ కేంద్రం బయట ముగ్గురు పోలీసులు, ఐదు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 20 మంది బీఎస్ఎఫ్ జవాన్లు, 6 రూట్లు ఏర్పాటు చేసి ఒక్కొక్క రూట్‌కు ముగ్గురు స్పెషల్ స్ట్రైకింగ్ పోలీస్ సిబ్బందితో నిరంతరం నిఘా ఉండేలా దాదాపు వంద మంది పోలీసులతో గట్టి బందోబస్తే ఏర్పాటు చేశా మన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

గార్లదిన్నె మండల వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే ఒక్కొ పోలింగ్ కేంద్రంలో ఆరుగురు చొప్పున 300 మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలకు ముగియనుంది.

గొడవ పడితే చర్యలు

యల్లనూరు: మండలవ్యాప్తంగా ఎక్కడైనా శాంతిభద్రలను విఘాతం కల్గించి గొడవలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గిరిబాబు హెచ్చరించారు. ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు టుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ఏవైనా సమస్యలుంటే పోలీసులకు తెలియజేయాలన్నారు. చిన్న పాటి గొడవలను పెద్దవి చేస్తే సహించేది లేదన్నారు. ఎన్నికల విధులకు ట్రైనీ ఐపీఎస్‌లు, డీఎస్పీలు సీఐలు, ఎస్ఐలు , కానిస్టేబుల్ 200 మంది హాజరయ్యారన్నారు.

శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా

గార్లదిన్నె: మండలంలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. ఆది వారం ఎస్ఐ మాట్లాడుతూ సోమవారం పోలింగ్ సందర్భంగా కేంద్రాల వద్ద, గ్రామాల్లో తగాదాలు, మద్యం విక్రయాలు, నేరపూరిత ఘటనలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలన్నారు.